


🎯**పదిసూత్రాలు బంగారు భవిష్యత్తుకు సోపానాలు**💥

-🔶అభయ - భవిత సర్టిఫైడ్ ట్రైనర్ డాక్టర్ స్వాతి చక్రపాణి స్పష్టం♦️

👉మదనపల్లె ఫిబ్రవరి 7, ( బి. శ్రీనివాసులు రెడ్డి ) : ✍️

▶️పీలేరు నియోజకవర్గం,కలికిరి పట్టణంలోని తపస్య పాఠశాల నందు శనివారం అభయ ఫౌండేషన్ వారి సౌజన్యంతో అభయ - భవిత పది సూత్రాలను పాఠశాల నందు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.

➡️పిల్లలందరికీ అర్థమయ్యే చిన్న నాటిక, ప్రాక్టికల్స్,మరియు ఒంటరిగా ఉన్నప్పుడు ఉండాల్సిన జాగ్రత్తలు,ఇబ్బందికి గురైనప్పుడు పాటించవలసిన ధైర్యసాహసాలు,ఉపయోగించవలసిన రక్షణ సామాగ్రి,గుడ్ టచ్,బ్యాడ్ టచ్,చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్లు,మొదలగు వాటి ద్వారా పిల్లలందరినీ అప్రమత్తత చేయడం జరిగింది.▶️ ఈ కార్యక్రమంలో అభయ - భవిత సర్టిఫైడ్ ట్రైనర్ డాక్టర్ స్వాతి చక్రపాణి,తపస్య అకాడమీ ఫౌండర్ రామాంజనేయులు,క్యాంపస్ ఇంచార్జి మోడెం శివప్రసాద్,తపస్య స్కూల్ టీచర్స్,స్టాఫ్ 24 మంది మరియు 500 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.➡️తపస్య స్కూల్లోని టీచర్ పద్మ మాట్లాడుతూ సురక్షితంగా ఉండటానికి ప్రవేశపెట్టిన ఈ పది సూత్రాలను తెలియజేయడం పిల్లలకి అవగాహన కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు.▶️దీని ద్వారా పిల్లలు మరింత ధైర్యంగా ముందుకు వెళతారని,ఇంత చక్కటి కార్యక్రమాలను ప్రవేశపెట్టిన అభయ ఫౌండేషన్ హైదరాబాద్ వారికి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు.

https://www.facebook.com/share/p/14VUAoe7BHZ/